క్లుప్తంగా

ఓటరు నమోదు కేంద్రంలో తనిఖీ



కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ విద్యానగర్ కాలనీ సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలోని ఓటరు నమోదు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఆర్డీఓ ఎల్.రమేష్ ఆదివారం తనిఖీ చేశారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై వచ్చిన దరఖాస్తుల వివరాలను బీఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భావ్‌సింగ్, ఆర్ఐలు సురేందర్, దశరథ రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రశ్నించినందుకే ఆరోపణలు

హసన్‌పర్తి: అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ సహకరించడం లేదని ప్రశ్నించినందుకే తనపై బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కార్పొరేటర్ అరుణకుమారి అన్నారు. పలివేల్పులలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్పొరేషన్ నుంచి విడుదలైన రూ.50 లక్షల నిధుల నుంచి పెగడపల్లికి రూ.30 లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు. డివిజన్‌లో జరిగిన ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి తాను హాజరైనట్లు చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పెగడపల్లి ప్రధాన రహదారి గుంతలుగా మారిందని బస్తీబాటలో కూడా వినతి పత్రం ఇచ్చినా స్పందన లేదని విమర్శించారు. ఇలాగే వ్యవహరిస్తే బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

'బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం'



కాశిబుగ్గ: బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని, రాబోయే ఎన్నికల్లో పార్టీకి అండగా నిలవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు కోరారు. పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి మంతెన అమరీష్ ఆధ్వర్యంలో 19వ డివిజన్‌లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రఘునారెడ్డి, మెరుగు ప్రకాష్, ఓం ప్రకాష్ కోలారియా, సతీష్ కట్టర్, గూడూరు కృష్ణ, అల్లి అజయ్, రాఘవాచారి, సుదర్శన్, గోవింద్‌సింగ్, అశోక్, నవీన్, అమర్, చందు పాల్గొన్నారు.

బదిలీల్లో పారదర్శకత పాటించాలి



మడికొండ: బదిలీలు, పదోన్నతుల్లో అన్ని వర్గాల ఉపాధ్యాయులకు న్యాయం చేకూరేలా పారదర్శకత పాటించేలా ప్రభుత్వానికి విన్నవించాలని పీఆర్టీయూ తెలంగాణ నాయకులు కోరారు. ఈమేరకు పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పర్వతి సత్యనారాయణకు సూచించారు. నగరానికి ఆదివారం వచ్చిన సత్యనారాయణను రాష్ట్ర నాయకులు మన్నె చంద్రయ్య, రావులకార్ వెంకటేష్, తాడిచర్ల రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు వికలాంగ ఉపాధ్యాయులకు 40శాతం ఉన్నవారికి బదిలీల్లో అవకాశం కల్పించాలని, 70శాతం పైన వైకల్యం ఉన్న ఉపాధ్యాయులకు బదిలీల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. అందుకోసం ప్రభుత్వంతో చర్చించి, కాలం చెల్లిన నిబంధనలు పక్కన పెట్టేలా చూడాలని సత్యనారాయణకు విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు.

ప్రొఫెసర్ మనోహర్‌కు ఉత్తమ అవార్డుపై హర్షం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ హిస్టరీ విభాగం అధిపతి ప్రొఫెసర్ మనోహర్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు లభించడంపై చరిత్ర పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి పోతరవేణి, తదితరులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ మనోహర్ గత 22ఏళ్లుగా బోధన, పరిశోధన పరంగా ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. యూనివర్సిటీలో ఆయన చేసిన సేవలకు గుర్తింపు లభించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి, సతీష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ కృష్ణ, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

కాజీపేట: కాజీపేట మండలం సోమిడి గ్రామంలో ఆదివారం మృతి చెందిన దోమ పద్మ కుటుంబ సభ్యులను డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. పరామర్శించిన వారిలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీతో పాటు నాయకులు, తదితరులు ఉన్నారు.

నగరంలో ఘనంగా పోచమ్మ బోనాలు



హసన్‌పర్తి: ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కాశిబుగ్గ: వివేకానందకాలనీలో బోనాలతో మహిళలు



ఖిలా వరంగల్: పోచమ్మ గుడికి బయలుదేరిన భక్తులు

కాజీపేట: పైరు పచ్చగా.. రైతు మెచ్చగా ప్రతి ఇల్లు కళకళలాడగా పశుపక్ష్యాదులు సైతం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండేలా సల్లంగా చూడు తల్లీ అంటూ నగరంలోని ప్రజలు ఆదివారం పోచమ్మతల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: నగరంలోని ఒకటవ డివిజన్‌లో పోచమ్మ తల్లి బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా అమ్మవారికి భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్‌రెడ్డి, నంది శ్రీనివాస్, తోట నాగరాజు, దేవేందర్, ఆకుల కిరణ్, పావురాల సమ్మయ్య, సరోత్తంరెడ్డి, సుభాష్, భీష్మాచారి, శ్రీకాంత్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు. నగరంలోని టీఎన్జీవోస్ కాలనీ -2లో పోచమ్మ తల్లి బోనాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు రాంరెడ్డి, కార్యదర్శి కిషన్‌రెడ్డి, కోశాధికారి రాచర్ల కిరణ్, ఉపాధ్యక్షుడు గుత్తికొండ నారాయణ, సభ్యులు రమేష్, శ్రీధర్, మంజుల, మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో మహిళలు బోనాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గాంధీనగర్ పోచమ్మ ఆలయం వద్ద బోనాలతో మహిళలు



మడికొండ: ఆలయంలో మొక్కులు చెల్లిస్తున్న మహిళలు

కాశిబుగ్గలో..

కాశిబుగ్గ: 18, 19వ డివిజన్లలోని కాశిబుగ్గ, వివేకానందకాలనీ, గాంధీనగర్, శాలినినగర్లలో పోచమ్మ బోనాలను ఆదివారం నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి వెళ్లి పూజలు చేసి బోనం సమర్పించారు. గాంధీనగర్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, శాలినినగర్‌లో తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని పూజలు చేశారు.

విశ్వనాథకాలనీలో..

ఖిలా వరంగల్: శ్రావణ మాసం సందర్భంగా వరంగల్ విశ్వనాథకాలనీలో అభయాంజనేయ స్వామి చైర్మన్ కర్నె రవీందర్ ఆధ్వర్యంలో పోచమ్మతల్లి బోనాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకుని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సత్యనారాయణ, వాసుదేవ్, సదానందం, శ్రీనివాస్, రమేష్, సురేందర్, పాండురంగం, జగదీశ్వర్, రంగారెడ్డి పాల్గొన్నారు.

46, 64వ డివిజన్లలో..

మడికొండ: 46, 64వ డివిజన్ల పరిధిలోని మడికొండ, రాంపూర్, టేకులగూడెం, ఉనికిచర్ల గ్రామాల్లో ఆదివారం పోచమ్మ తల్లి బోనాలను నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య బోనాలతో ఆలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



కాజీపేట: కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని మెట్టు రామలింగన్న -3 కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. ఈమేరకు 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అనిల్, బండి యాదగిరి, యామిని, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు గవర్నర్ అభినందన



విద్యార్థినులను అభినందిస్తున్న గవర్నర్

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత పాఠశాల విద్యార్థినులను రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అభినందించారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసైని పాఠశాల 'హరితమిత్ర' బృందం సభ్యులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా హరితమిత్ర బృందం అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమాలను గవర్నర్‌కు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట రాంబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పలయ్య



కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

హన్మకొండ: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని ప్రజలకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పలయ్య పిలుపునిచ్చారు. హనుకొండ రాంనగర్‌లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో పార్టీ హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం జాతీయ కమిటీ దేశ వ్యాప్తంగా ఈనెల 7వరకు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని తెలిపారు. అనంతరం నిరసన కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో సీపీఎం నాయకులు వాంకుడోతు వీరన్న, రవీందర్, లింగమూర్తి, రాజు, అనిత పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాలు చేపట్టాలి

కాజీపేట: కేంద్రం ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ పార్టీ కార్యకర్తలు, నాయకులు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీపీఎం మండల కమిటీ బాధ్యులు ఓరుగంటి సాంబయ్య పిలుపునిచ్చారు. కాజీపేట మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంటి రవి, గడ్డం అశోక్, రాజు, మోహన కస్తూరి రాజు పాల్గొన్నారు.

'ఏవీవీ'లో ఉచిత వైద్య శిబిరం

రామన్నపేట: వరంగల్ ఏవీవీ విద్యాసంస్థలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకర ఆస్పత్రి హైదరాబాద్ సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎముకలు, మోకాళ్ల నొప్పులకు సంబంధించి డాక్టర్ అభిషేక్, డాక్టర్ రాము, ఫిజియోథెరపిస్ట్ ఆధ్వర్యంలో సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 303 వాకర్ ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్ కుమారస్వామి, చింతం సారంగపాణి, ఎల్లాగౌడ్, జంద్యం కరుణాకర్, ఎర్రం శ్రీనివాస్, ఏవీవీ లైఫ్ మెంబర్ చందా శ్రీకాంత్, మిట్టపల్లి హరిప్రసాద్, రాకం మనోహర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా..

దామెర: బీజేపీతోనే సుపరిపాలన సాధ్యమని అవకాశం ఇస్తే నిరూపించి చూపిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వానిది ఆర్భాటం తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. దామెర మండలంగా ఏర్పడి ఏడేళ్లు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ ప్రభుత్వ భవనాలు నిర్మించలేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు.

'మడేలయ్య' ప్రతిష్ఠాపనకు భూమి పూజ

హన్మకొండ చౌరస్తా / రామన్నపేట: రజకుల ఆరాధ్య దైవమైన మడేలయ్య విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆదివారం భూమి పూజ చేశారు. హనుమకొండ ములుగురోడ్డులోని మత్స్యశాఖ కార్యాలయం వెనుక స్థలంలో నిర్వహించిన భూమి పూజకు తెలంగాణ అర్చక సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ చీకటి శారద, కుల పెద్దలు సాంబరాజు దశరథం, రాచర్ల కనుకయ్య, చీకటి రాజు, వీరస్వామి, రాజు, భిక్షపతి, సురేష్, కుమార్, హరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గంగు ఉపేంద్రశర్మను సన్మానిస్తున్న రజక కులస్తులు, తదితరులు

వైభవంగా బొడ్రాయి వార్షికోత్సవం

వరంగల్ చౌరస్తా: వరంగల్ కూరగాయల మార్కెట్‌కు సమీపంలోని బొడ్రాయి 13వ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ శాసన మండలి డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాశ్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు చింతాకుల సునీల్, పోలెపాక యాకుబ్, దుబ్బ శ్రీనివాస్, స్థానికులు బాషాపాక సదానందం, కట్కూరి సుధాకర్, పోలెపాక శరత్, భారత్, రాజేష్, సుకుమార్, కొమ్ము శ్రీధర్, రాజ్ కుమార్, జంగం శ్రీను, గోపి హాజరై పూజలు చేశారు. భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు.



పూజలో బండా ప్రకాశ్, తదితరులు

మానవాళి మనుగడకు చెట్లు దోహదం

హన్మకొండ: మానవాళి మనుగడకు వృక్ష సంపదను సృష్టించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సూచించారు. తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, రేవతి దంపతులు ఆదివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ, టీజీఏ నాయకులు పుష్పగుచ్ఛాలు, మొక్కలు అందించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాల కుమ్మరి పరశురాములు, నయీం, మోటె చిరంజీవి, బైరపాక ప్రశాంత్, గండికోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంత్, పస్తం అనిల్, ప్రభుదాసు, ఎజాస్, హుస్సేన్, మహేష్, అనిల్, పవన్, కూచన సునీల్, సాయిరాం పాల్గొన్నారు.



మొక్క నాటి సెల్ఫీ దిగుతున్న చీఫ్ విప్

భద్రకాళి దేవాలయంలో పూజలు

హన్మకొండ కల్చరల్: వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, రేవతి దంపతులు ఆదివారం భద్రకాళి దేవాలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈఓ శేషుభారతి, అర్చకుడు భద్రకాళి శేషు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసి మహాదాశీర్వచనం చేశారు.

'పెద్దమ్మగడ్డను విస్మరించిన చీఫ్‌విప్'



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న రాకేష్‌రెడ్డి

హన్మకొండ చౌరస్తా: పేదలు, దళితులు నివసించే 4వ డివిజన్‌లోని పెద్దమ్మగడ్డ ప్రాంతాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ విస్మరించారని బీజేపీ అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్తీబాటలో భాగంగా పెద్దమ్మగడ్డలో ఆదివారం ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వినయ్‌భాస్కర్.. పెద్దమ్మ గడ్డ ప్రజలను కేవలం ఎన్నికల కోసం మాత్రమే వినియోగించుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మొదటగా పెద్దమ్మగడ్డను మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దేవయ్య, అశోక్, మహేందర్, వెంకట్, ప్రభువాసు, రాజు, కల్యాణ్, రజినీ, కౌసల్య, శాంతమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పాత్ర కీలకం

నయీంనగర్: ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో, ప్రజల హక్కులను రక్షించడంలో జర్నలిస్టులు కీలక భూమిక పోషిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో డీజేఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సభలో రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికి వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్తంగా

ఉపాధ్యాయ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

హసన్‌పర్తి: ఈనెల 5వ తేదీన నిర్వహించనున్న ఉపాధ్యాయ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని 56వ డివిజన్ అధ్యక్షుడు రుద్రోజు మణీంధర్‌నాథ్ పిలుపునిచ్చారు. కార్పొరేటర్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించనున్నట్లు వివరించారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు దూలం రాజేందర్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ చింత రమేష్, డివిజన్ బీఆర్ఎస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు శంకర్, నాయకులు గూడెం రమేష్, అభిషేక్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

శ్యామల దుర్గాదాస్ కాలనీ ఉత్సవ కమిటీ ఎన్నిక

హన్మకొండ: హనుమకొండలోని శ్యామల దుర్గాదాస్ కాలనీ గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీని పార్కులో ఆదివారం ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పొన్నోజు వీరబ్రహ్మాచారి వ్యవహరించగా, అధ్యక్షుడిగా డాక్టర్ నల్లాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రొయ్యల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా తంగెళ్లపల్లి శంకరాచారి, కోశాధికారిగా గూడూరు రవీందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా పొన్నాజు వీరబ్రహ్మాచారి, సభ్యులుగా శ్రీరాం దయాకర్, రాంపెల్లి రాజప్రభు, కటకం శివప్రసాద్, అయోధ్య, ఓదెల రమేష్, చెన్నూరి బాపురావు, రేబెల్లి శ్యాంకుమార్ ఎన్నికయ్యారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

నయీంనగర్: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు ఆదేశించారు. 6వ డివిజన్ నయీంనగర్ జాగృతి కాలనీలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులను మధు ఆదివారం ప్రారంభించారు.

శంఖారావానికి తరలిన పద్మశాలీలు



హసన్‌పర్తి: హైదరాబాద్‌లో నిర్వహించిన పద్మశాలి శంఖారావానికి హసన్‌పర్తి మండలం నుంచి పద్మశాలీలు భారీ సంఖ్యలో ఆదివారం తరలివెళ్లారు. జెండా ఊపి వాహనాలను పద్మశాలి సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దీకొండ భిక్షపతి ప్రారంభించారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం హసన్‌పర్తి అధ్యక్షుడు కేదారి రాకేష్, నాయకులు సట్కూరి సంతోష్, నల్ల సత్యనారాయణ, రమేష్, కిరణ్, రవి, రాజాసాంబయ్య పాల్గొన్నారు.

క్షతగాత్రుల ఆరోగ్యంపై ఆరా

హసన్‌పర్తి: కమలాపూర్ మండలం అంబాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను బీఎస్పీ వర్ధన్నపేట నియోజక అధ్యక్షుడు చాతళ్ల వేణుగోపాల్ ఆదివారం పరామర్శించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాకేష్, పున్నంచందర్, సందీప్ యోగక్షేమాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వేణుగోపాల్ వెంట బీఎస్పీ నాయకులు బిందు, ఓంకార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే టికెట్ నాకే కేటాయించాలి

ఖిలా వరంగల్: విద్యావేత్త, న్యాయవాది, బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు బీజేపీ తూర్పు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని బీజేపీ నేత అల్లం నాగరాజు కోరారు. ఈమేరకు ఖిలా వరంగల్ పడమరకోట జంక్షన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, హుజూరాబాద్ ఎమ్మెల్యే, ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను వేర్వేరుగా కలిసి అభ్యర్థించినట్లు తెలిపారు. సమావేశంలో న్యాయవాది బొమ్మ నాగరాజు, నాయకులు పిట్టల కిరణ్, కొప్పుల క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

టికెట్ కేటాయించేలా చూడాలి



ఖిలా వరంగల్: తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో కాపు మహాసభ ఆదివారం జరిగింది. ఈమేరకు వరంగల్ తూర్పు నియోజవర్గం టికెట్ తనకు కేటాయించేలా మహాసభ కృషి చేయాలని కోరుతూ తన బయోడేటా పత్రాన్ని బీజేపీ నేత గంట రవికుమార్ అందజేశారు.

రోడ్డు ఎత్తు తగ్గించాలని ధర్నా

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం ముస్తాఫాపూర్ గ్రామస్తులు రోడ్డు ఎత్తు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రహదారిపై ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు ఎత్తు పోయడంతో ఇళ్లు లోతున పడిపోతున్నాయని ఆరోపించారు. దీంతో వర్షం కురిసినప్పుడల్లా వరదనీరు ఇళ్లలోకి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

పేద పిల్లలకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

కాజీపేట రూరల్: సమాజంలో నిరుపేద పిల్లల పట్ల సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని ఓరుగల్లు మేత్రాసనం పీఠాధిపతి, ఖమ్మం పాలనాధికారి బిషప్ ఉడుముల బాల ప్రశంసించారు. ఈమేరకు కాజీపేట ఫాతిమానగర్‌లోని సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో గ్యాగ్ సంస్థ సహకారంతో క్షయ, కుష్టు వ్యాధిగ్రస్తులకు రూ.17.25 లక్షల స్కాలర్‌షిపులను అందజేశారు. కార్యక్రమంలో సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు బాలస్వామి రెడ్డి, ప్రభాకర్, కోశాధికారి చిన్నప్ప, జాయింట్ సెక్రెటరీ కనకస్వామి, సీఈఓ సరిత, సొసైటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, సుగుణ జ్యోతి, సత్యప్రకాష్, సదానందం, విజయ్, రవి, రాజేందర్, విజయ, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఉడుముల బాల

గణపతి మండప నిర్మాణానికి పూజలు



కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాల మండప నిర్మాణ పనులను కాశిబుగ్గ వర్తక సంఘం అధ్యక్షుడు గుండేటి కృష్ణమూర్తి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తక సంఘం ఆధ్వర్యంలో కాశిబుగ్గలో 25ఏళ్ల నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేందర్, డాక్టర్ గోనె జగదీశ్వర్, ఉత్సవ సమితి కన్వీనర్ మండల శ్రీరాములు, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం, ఓంకారమూర్తి, గోరంటల మనోహర్, వేముల నాగరాజు తదితరులు ఉన్నారు.